

చేగుంట మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బోనాలతో ర్యాలీ తీస్తున్న మహిళ లు, ప్రజలు

# ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు సరైన న్యాయం
- బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి గ్రామాల్లో పెద్ద ఎత్తున్న మద్దతు ...
- చేగుంట మండలంలో కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజుల ప్రచారం..




చేగుంట ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజుల

చేగుంట, నవంబర్ 16 : ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజుల, జడ్పీచైర్ పర్సన్ రోజాశర్మ, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సోలిపేట సతీశ్ రెడ్డి అన్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా చేగుంట మండల పరిధిలోని చిట్టోజిపల్లి, రెడ్డిపల్లి, పోలంపల్లి, చేగుంట, బీ కొండపూర్ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని మహిళలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజుల, జడ్పీచైర్మన్ రోజాశర్మ, సోలిపేట సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం పేద బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నరన్నారు. గతంలో రైతులు కరెంటు, ఎరువులు, విత్తనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని, వ్యవసాయం దండుగా అన్న ప్రభుత్వాలకు సాధించుకున్న తెలంగాణలో వ్యవసాయాన్ని పండగ చేసి చూపించారన్నారు. రైతు బీమాతో రైతు కుటుంబానికి ప్రభుత్వం పెద్దదిక్కుగా నిలిచిందన్నారు. దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి గతంలో చేసిన అభివృద్ధే తప్ప మూడేండ్ల కింద గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు నియోజకవర్గంలో పైసా పనిచేయకుండా జూట మాటలతో ప్రజలను మోసం చేసే ప్రయాత్నం చేస్తున్నారని అన్నారు. దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, వెంకట నర్సింహారెడ్డి, రజనక్ ప్రవీణ్ కుమార్, నాయిని రాజ్‌గోపాల్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, వంటరి కొండల్‌రెడ్డి, నారాయణ రెడ్డి, పట్నం తానీషా, జీవన్‌రెడ్డి, బక్కి రమేశ్, వేణుగోపాల్ శర్మ, అల్లి అంజిరెడ్డి, కార్పొరేటర్ పుష్పానగేశ్, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల జయరాములు, సోమ సత్యనారాయణతో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

చేగుంటలో బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళా నేతలు



# సీఎం కేసీఆర్‌లోనే తెలంగాణ అభివృద్ధి

బీఆర్ఎస్ గజ్వేల్ మండలాధ్యక్షుడు మధు


గజ్వేల్, నవంబర్ 16 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెండె మధు అన్నారు. గురువారం మండల పరిధిలోని బెజుగామలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్‌ను మరోసారి ప్రజలు దీవించాలని కోరారు. కేసీఆర్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలన్నారు. తొమ్మిదేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు పార్టీ శ్రేణులు వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను చూడాలనే ఆశయంతో ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. గ్రామాల్లోని కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, దయాకర్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, చిన్నమల్లయ్య, సర్పంచ్ అండాలమ్మాసత్తయ్య, ఎంపీటీసీ గంగాధర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సాయిలు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, స్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



బెజుగామలో ప్రచారంలో పాల్గొన్న నాయకులు

# గజ్వేల్‌లో లక్ష మెజార్టీ ఖాయం

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజుయాదవ్, తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎఫ్‌డీసీ చైర్మన్ గులాబా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీతారవి ముదిరాజ్, నాయకులు రవి, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే గ్రామాలు అభివృద్ధి

- రంగాయిపల్లి, కూచారం గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



రంగాయిపల్లిలో కూలీలతో కలిసి పని చేస్తూ ప్రచారం చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి

మనోహరాబాద్, నవంబర్ 16 : సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని, అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉండే పల్లెలను ఆదర్శ గ్రామాలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు శేఖర్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్, కూచారం గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతిపక్షాల మోసపూరిత మాటలను నమ్మొద్దని, గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఎం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్ నాగభూషణం, నాయకులు పెంటాగౌడ్, పంజా భిక్షపతి, నరేందర్‌గౌడ్, భిక్షపతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



ఇంటింటి ప్రచారంలో నేతలు

తూప్రాన్, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందని గడప లేదని, అందుకే ప్రతి ఒక్కరూ ఈనెల 30న కారు గుర్తుకు ఓటేసీ సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తూప్రాన్ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ చింతా రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు పరిధిలోని బ్రాహ్మణపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌కే సాధ్యమన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.